



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 218

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 6 జనవరి 2024


## జనం చెంతకే సంక్షేమం.... అర్హతే ప్రామాణికం

● ముఖ్యమంత్రి వైయస్.జగన్






**తాడేపల్లి,కలంకౌంటర్ :** 2021లో ఈ కార్యక్రమం మొదలుపెట్టి ప్రతి ఆరునెలలకొకమారు చేస్తున్నాం. ఈ ఐదు పర్యాయాలను లెక్కలోకి తీసుకుంటే దాదాపు రూ.1,700 కోట్లు అర్హత ఉండి పొరపాటున మిస్ అయిన లబ్ధిదార్లకు మరలా తోడుగా నిలబడుతూ వారికి అందించాం. ఇందులో భాగంగా వివిధ పథకాలకు సంబంధించి దాదాపుగా 68,990 మందికి లబ్ధి చేకూరుస్తూ సుమారు రూ.98 కోట్ల మొత్తాన్ని వాళ్ల అకౌంట్ల ద్వారా అందిస్తున్నాం. వివిధ పథకాల్లో మిస్ అయిన వారికి అండగా.. అమ్మఒడి కార్యక్రమాన్ని మనం తీసుకొచ్చినప్పుడు 42.62 లక్షల మంది అర్హత పొందారు. వారందరి ఖాతాల్లోకి డబ్బులు పడ్డాయి. ఈ పథకానికి సంబంధించి వివిధ కారణాల వల్ల మిస్ అయిన మరో 40,616 మంది మరలా దరఖాస్తు చేస్తుకుంటే ఇవాళ నగదు అందిస్తున్నాం. అలాగే జగనన్న చేదోడు ద్వారా అప్పట్లో 3.25లక్షల మందికి మంచి జరిగింది. ఇప్పుడు వివిధ కారణాల వల్ల అందుకోలేకపోయిన మరో 15వేల మందికి ఇస్తున్నాం. ఈబీసీ నేస్తం కింద అప్పుడు 4.40 లక్షల మందికి మంచి జరగ్గా.. ఇప్పుడు మరో 4,180 మందికి లబ్ధి జరుగుతుంది. వైఎస్సార్ వాహనమిత్ర ద్వారా అప్పట్లో 2.80లక్షల మందికి మంచి జరగ్గా ఇప్పుడు మరో 3,030 మందికి మంచి చేస్తున్నాం. మత్స్యకారభరోసా ద్వారా అప్పుడు 1.20లక్షల మందికి మంచి జరగ్గా.. ఇవాళ మరో 2వేల మందికి లబ్ధి జరుగుతుంది. కళ్యాణమస్తు%--% షాదీతోపా ద్వారా అప్పట్లో 29,934 మందికి మేలు జరిగితే.. ఇప్పుడు 1,912 మందికి లబ్ధి జరుగుతుంది. వైఎస్సార్ కాపునేస్తం ద్వారా 3.60 లక్షల మందికి అప్పుడు మేలు జరగ్గా... ఇవాళ మరో 1,884 మందికి మంచి చేస్తున్నాం. నేతన్న నేస్తం ద్వారా అప్పట్లో 80,686 మందికి మంచి జరగ్గా... ఇవాళ మరో 352 మందికి మంచి చేస్తున్నాం.

## జగన్ ఏపీని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడు

● మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**కనిగిరి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీని మరో 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కనిగిరిలో సమర శంఖారావం బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈసభకు టీడీపీ, జనసేన శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని కనిగిరి నుంచి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "నేను సైకోకి భయపడను. సైకో పోవాలి..సైకిల్ రావాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. పులివెందుల నుంచి వచ్చి చీమకుర్తి గ్రానైట్ దోచుకుంటున్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు పేదరికంలో ఉన్నా ఇతర ప్రాంతాల వలస వెళ్లి స్థిరపడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వా కనిగిరి రూపురేఖలు మారుస్తాను. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదం. దేశంలో మొదటిసారి రెండు రూపాయలకే ఎన్టీఆర్ బియ్యం ఇచ్చారు. ప్రజలకి జగన్ ఇప్పుడు 10రూపాయలు ఇచ్చి.. 100 దోచుకుంటున్నారు. జగన్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం తెలియదు. ఉద్యోగాలు ఇవ్వడం తెలియదు. జాతీయ స్థాయిలో జరిగిన సర్వేలో నిరుద్యోగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు.

**జగన్ ప్రభుత్వంలో అన్నీ వీరబాదుడే :** 2019 లో ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఇప్పుడు మోసపోయామని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో జగన్ ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారు. రాష్ట్రాన్ని సైకో చేతిలో పెడితే ఐదేళ్లలో ఐదు కోట్ల మంది బాధితులు అయ్యారు. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తే జగన్ గంజాయి ఇస్తున్నాడు. జగన్ ప్రభుత్వంలో వీరబాదుడు. దేశంలో పెట్రోల్, డీజిల్, ఏపీలో విద్యుత్ ఛార్జీలు ఎక్కువ. జగన్ దోపిడీ వల్ల విద్యుత్ బిల్లులు పెరిగాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలని మేం ప్రయత్నించాం. చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇస్తే జగన్ ట్రాక్టర్ ఇసుకకి 5000 వేల రూపాయలు వసూలు చేస్తున్నాడు. జగన్ నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.


## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎం ఎల్ ఏ కోన రఘుపతి



**బాపట్ల,కలంకౌంటర్ :** బాపట్ల ఎం ఎల్ ఏ కోన రఘుపతి శుక్రవారం ఆయన నివాసంలో కలం కౌంటర్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకుల అభిరుచికి అనుగుణంగా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఈ – పేపర్ ప్రారంభించడం యాజమాన్యం ముందు చూపుకు నిదర్శనం అన్నారు. పత్రిక నాణ్యత, క్యాలెండర్ నాణ్యత, రంగు రంగుల పేజీలతో ఆకర్షనీయంగా తీర్చి దిద్ది పాఠకుల మదిలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. ఈ కార్యక్రమం లో కలం కౌంటర్ దినపత్రిక పాత్రికేయులు శ్రీరామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కలం కౌంటర్ క్యాలెండర్ అవిష్కరిస్తున్న టీడీపీ ఇంచార్జి వేగేసిన నరేంద్ర వర్మ

● పత్రిక మరింత అభివృద్ధి చెందాలి ● టీడీపీ ఇంచార్జి నరేంద్ర వర్మ



**బాపట్లొ,కలంకౌంటర్ :** సమాజ హితం కోసం క్రమశిక్షణ తో నడుపుతున్న కలం కౌంటర్ దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని బాపట్ల టీడీపీ ఇంచార్జి వేగేసిన నరేంద్ర వర్మ ఆకాంక్షించారు. శుక్రవారం కలం కౌంటర్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల న్యూస్ కవర్ చేస్తూ పాఠకుల ఆదరణ పొందిన పత్రికగా నిలిచిందన్నారు.




# ప్రపంచ తెలుగు మహాసభ లకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు





**తూ. గో. జిల్లా,కలంకౌంటర్ :** ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ప్రపంచ తెలుగు మహాసభ సందర్భంగా 10,000 మందితో నిర్వహించిన శతక పద్య దశ సహస్ర గళార్చన వేమన శతకం 108 వేమన పద్యాలు లో పాల్గొనుటకు వంద మంది విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం గైడ్ కళాశాలకు వెళ్లడం జరిగిందని దీనిని గజల్స్ శ్రీనివాస్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో 108 వేమన శతకాలు పాడటం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని పట్నాయక్ మాస్టారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ప్రసన్న, జయలక్ష్మి, లక్ష్మి కుమారి, రవి, అనూష, రవళి, మూర్తి, శ్రీనివాస్, మేనక పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను,అధ్యాపక బృందాన్ని సెక్రటరీ నాగమణి అభినందించారు .

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో ఎంవీఎస్ నాగిరెడ్డి...





**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షులు ఎంవీఎస్ నాగిరెడ్డి దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన నాగిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలోని పండితులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి దంపతులను చక్రధరరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు ( బుల్లి ), సర్పంచ్ నందిగం మేరీరాణీ, పిఏసిఎస్ చైర్మన్ రావి రాంప్రసాద్, మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నందిగం అభిషేకరావు, కొల్లాల మధుసూదనరావు, ఆర్ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాదచారులకు పువ్వులు ఇస్తూ నిరసన తెలిపిన అంగన్వాడీలు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు చేస్తున్న సమయం నిరసన కార్యక్రమాలు శుక్రవారం 25 రోజుకు చేరుకున్నాయి. 25వ రోజు సమ్మెలో భాగంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో బంటుమిల్లి బస్టాండ్ దగ్గర ఏర్పాటుచేసిన టెన్టు వద్ద ధర్నా చేశారు. అనంతరం పాదచారులకు ,వాహనదారులకు అంగన్వాడి టీచర్లు ,ఆయాలు పూలు ఇచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాకు వేతనాలు పెంచడానికి హామీ ఇచ్చారని ఇచ్చిన హామీను నెరవేర్చమని గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న మాకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చలేదని దానికి నిరసనగా మీకు పువ్వులు ఇచ్చి నిరసన తెలియజేస్తున్నామని వాహనదారులకు పాదచారులకు వాళ్ల బాధను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ధనశ్రీ సిఐటి నాయకులు బాజీ పాల్గొన్నారు

## నేడు పొన్నలూరు కు మంత్రి ఆదిమూలపు సురేష్ రాక

**పొన్నలూరు, కలంకౌంటర్ :** నేడు రాష్ట్ర మున్సిపల్ ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పొన్నలూరు మండలానికి తొలిసారిగా విచ్చేయనున్నారు. వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొంటున్నారని మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బాలకోటి రెడ్డి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు పొన్నలూరు మండల ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరుగు వై యస్ ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

# కే.డి.సి.సి బ్రాంచ్ నూతన భవన ప్రారంభోత్సవం

● ఎమ్మెల్యే కొడాలి నాని, బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతితో కలిసిప్రారంభించిన జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక





**గుడ్లవల్లేరు,కలంకౌంటర్ :** మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంక్ గుడ్లవల్లేరు బ్రాంచ్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత భవన ప్రారంభోత్సవంలో పాల్గొనందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు రైతులు మరియు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని పూజా కార్యక్రమాలు నిర్వహించగా, జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక బ్యాంక్ భవనాన్ని ప్రారంభించారు. భవనంలో ఇతర విభాగాలు ప్రారంభించిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగ అభివృద్ధికి రుణాలు మంజూరు చేస్తూనే, రైతన్నల సంక్షేమానికి సీఎం జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. రైతులకు చేయూతనిచ్చే కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు, 11 వేల కోట్ల వృద్ధితో కేడీసీసీ బ్యాంక్ రాష్ట్రంలోనే ముందు వరసలో నిలవడం బ్యాంక్ కమిటీ సభ్యుల పనితీరుకు నిదర్శనమని ఎమ్మెల్యే నాని కొనియాడారు. రాష్ట్రంలోని పేద వర్గాలు మరియు రైతాంగ అభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న మంచి కార్యక్రమాలు ఎనలేనివని ఎమ్మెల్యే నాని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తేవడంతో పాటు వారి సంక్షేమానికి ఎనలేని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న సీఎం జగన్ ను ఆశీర్వదించి, వైసిపి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కొడాలి నాని పిలుపునిచ్చారు. సీఎం జగన్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమని జడ్పీ చైర్మన్ హారిక, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి హర్షం వ్యక్తం చేశారు. బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవ వేడుకల్లో ఎంపీపీ కొడాలి సురేష్,బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ కమిటీ సభ్యులు పడమటి సుజాత, కొమ్మినేని రవిశంకర్, రవీంద్ర రానా, తలుపుల వెంకట కృష్ణారావు, వెంకయ్య, భూక్యరాణి, మండల వైసీపీ కన్వీనర్ సాయన రవి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్,పాలేటి చంటి, గుడ్లవల్లేరు మండల వైసీపీ బూత్ కమిటీల ఇన్చార్జ్ కోటప్రోలు నాగు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెన్నేరు ప్రభాకర్, దుగ్గిరాల శేషుబాబు, శ్రీ కొండలమ్మ దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శేషం గోపి, గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, బ్రాంచ్ పరిధిలోని బ్యాంక్ ల చైర్మన్లు, మండల ప్రముఖులు పాల్గొన్నారు.

# మీ పిల్లల్లో టాలెంట్ ఉందా? వెంటనే వీడియో తీసి పోస్ట్ చేయండి..

# జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం!

**ఒంగోలు, కలంకౌంటర్ :** తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి




వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అంది స్తోంది. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే.. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniorsS7Auditions. Zee5.com లో పోస్ట్ చేయాలి. లేదా 9100054301 dramajuniorsseason7@gmail.com $ 5 కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని గమనించాలి.

# విశాఖ వేదికగా పాలిటెక్నిక్ విద్యార్థులకు జాబ్ మేళా

● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి ● డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ పోస్టులకు జనవరి 8, 9 తేదీల్లో ఉద్యోగ మేళా ● అంతర్జాతీయ సంస్థ సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్ లో అవకాశాలు



**విజయవాడ,కలంకౌంటర్ :** డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలలో 2022, 2023 సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో పాటు, 1 నుండి 3 సంవత్సరాల అనుభవం కలిగియున్న అభ్యర్థుల కోసం విశాఖ వేదికగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పునరుత్పాదక ఇంధన పరిష్కారాల ప్రొవైడర్ గా ఉన్న సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా దేశవ్యాప్తంగా డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ అవకాశాల కోసం ఉద్యోగ మేళా నిర్వహించటం జరగనుందన్నారు. జనవరి 8, 9 తేదీలలో విశాఖపట్నంలోని గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్లో దీనిని నిర్వహిస్తున్నామని నాగరాణి తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పునరుత్పాదక ఇంధన రంగంలో ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అంది పుచ్చుకునేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం సాంకేతిక విద్యా శాఖ ట్రైనింగ్, ప్లేసెమెంట్ విభాగం అధికారులను 7382082692, విశాఖపట్నం గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ సిబ్బందిని 7382463845 నెంబర్ లలో సంప్రదించవచ్చని చదలవాడ నాగరాణి వివరించారు.

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు హర్షణీయం

● నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.



**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** కర్లపాలెం మండలం, ఎమ్ వి రాజు పాలెం గ్రామం షాదీఖానా నందు అహ్మద్ పఠాన్ ఆధ్వర్యం లో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో బాపట్ల తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త వెగేశన నరేంద్ర వర్మ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మాట్లాడే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న సూక్తిని పాటిస్తూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు పేదలకు సహాయం చేయటం ఎంతో గొప్ప విషయం అన్నారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు మరింత గా ముందుకు వెళ్లి పేదలకు సహాయం చేయాలన్నారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా తన వంతుగా ఐదు సంవత్సరాలు ప్రతి నెల రూ . రెండు వేల రూపాయిలు ఇస్తానని అన్నారు. అనంతరం అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులతో కలసి పేదలకు దుప్పట్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు వై భూపతిరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష , కర్లపాలెం గ్రామ పార్టీ సమన్వయ కర్త, మాజీ ఏం.పి.టి.సి. షేక్ బాజి ,దాస్ ,కాలేషా ,గౌస్ ,హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాయింట్ కలెక్టర్ గా గీతాంజలి శర్మ!!!



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం శుక్రవారం కృష్ణాజిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా గీతాంజలి శర్మ తన కార్యాలయం లో పదవి బాధ్యతలు చేపట్టారు. వేదపండితులు వేదమంత్రాలతో ఆశీం-ర్వదించారు. గత కలెక్టర్ అపరాధిత సింగ్ నుండి బాధ్యతలు తీసుకున్నా ఆమె మీడియాతో మాట్లాడారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన గీతాంజలి శర్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తూర్పుగోదావరి జిల్లా గుంటూరు జిల్లా లో విధులు నిర్వహించిన అనుభవం ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా ను ప్రగతి పథం లో ఉండే విధంగా తన వంతు కృషి చేస్తన్ననారు. ప్రత్యేక గుర్తింపు పొందిన జిల్లా ను క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరలో విధివిధానలు ప్రకటిస్తానని తెలిపారు. అనంతరం కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజబాబు ను మర్యాదపూర్వకంగా కార్యాలయం నందు కలిశారు. కలెక్టర్ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు అభినందనలు తెలియజేశారు.

# చేనేత కార్మికుడు నాగరాజుకు సీఎం జగన్ అభినందనలు



**గుంటూరు,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి అరుదైన కానుక అందింది. వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని అర్హులకు లబ్ది చేకూర్చే కార్యక్రమంలో సీఎం జగన్కి మంగళగిరికి చేనేత కార్మికుడు మురుగుడు నాగరాజు పట్టు వస్త్రాలు అందించారు. తాను స్వయంగా నేసిన చేనేత చీరను సీఎం జగన్ చేతికి అందించారు. ఈ కానుకను ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతికి అందించాలని నాగరాజు కోరారు. ఈ సందర్భంగా నాగరాజు నైపుణ్యాన్ని చూసి సీఎం జగన్ అభినందించారు.

## ప్రజలకు పనికిరాని పాలనకు చరమగీతం పాడండి - ఎమ్మెల్యే గణబాబు


**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేయని ఈ వైసిపి ప్రభుత్వం పాలనకు చరమగీతం పాడాలని ఎమ్మెల్యే గణబాబు పిలుపునిచ్చారు. 61 వ వార్డు శుక్రవారం నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో జనం నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని విధంగా అప్పులు చేసి సంక్షేమం అంటూ పంచి పెడుతూ అభివృద్ధిని పక్కన పెట్టేసిన ఘనత వైసిపికే దక్కుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధి రాబోయే రోజుల్లో చేపడుతున్న అభివృద్ధి ప్రజల ముందు ఉంచమని తెదేపాకు పట్నం కట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేశ్, కాకి పోలిరెడ్డి సర్వసిద్ధి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ చేసిన ఐ.ఎఫ్.సి ఫౌండేషన్



**కందుకూరు,కలంకౌంటర్ :** ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 4 సంవత్సరముల నుండి నిరుపేదలకు, వితంతవులకు, వికలాంగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తూ వస్తున్న ప్రతి నెల 1వ తారీకు ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఈ రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె. ఎడ్వర్డ్ ఎస్సై2 కందుకూరు టౌన్ మాట్లాడుతూ పేదవారికి ఆకలి తీర్చేదిశగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరు పేదవారి కోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సాజిద్, సెక్రెటరీ షంషేర్, ట్రజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్ షూద్దిన్ పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడు నాగరాజుకు సీఎం జగన్ అభినందనలు



**గుంటూరు,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి అరుదైన కానుక అందింది. వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని అర్హులకు లబ్ది చేకూర్చే కార్యక్రమంలో సీఎం జగన్కి మంగళగిరికి చేనేత కార్మికుడు మురుగుడు నాగరాజు పట్టు వస్త్రాలు అందించారు. తాను స్వయంగా నేసిన చేనేత చీరను సీఎం జగన్ చేతికి అందించారు. ఈ కానుకను ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతికి అందించాలని నాగరాజు కోరారు. ఈ సందర్భంగా నాగరాజు నైపుణ్యాన్ని చూసి సీఎం జగన్ అభినందించారు.



లూయిస్ బ్రెయిలీ జయంతి వారోత్సవాలను తిరువూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శుక్రవారం నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, వికలాంగుల సంఘ నాయకులు ఆంజనేయులు, అధ్యాపకులు నగేష్, విద్యార్థులు నివాళులు అర్పించారు.

–తిరువూరు,కలంకౌంటర్ :

# తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి పార్లమెంట్ జిల్లా కన్వీనర్ గా పి. వి. ఫణి కుమార్.



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి మచిలీపట్నం పార్లమెంట్ జిల్లా కన్వీనర్ గా నూతనంగా నియమితులైన పి. వి. ఫణి కుమార్ ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, కొనకళ్ళ నారాయణరావు అభినందించి, ఫణి కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ. బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. బ్రాహ్మణుల లోని కడుపేదరికాన్ని చంద్రబాబు గుర్తించి తొలిసారిగా మన రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిరుపేద బ్రాహ్మణులకు ఆ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల పథకాలను అందజేసి ఆదుకున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. ప్రతినిత్యం పార్టీ కోసం కష్టపడే ఫణి కుమార్ ను రాష్ట్రపార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించడం అభినందనీయం అన్నారు. లిబ్రాహ్మణ సాధికార సమితి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన, చంద్రబాబుకు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, అచ్చె నాయుడు కు, యువనేత నారా లోకేష్ కు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కు, మాజీ పార్లమెంట్ సభ్యులు, కొనకళ్ళ నారాయణరావు కు, జిల్లాలోని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలకు, వివిధ హోదాల్లోని నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బుచ్చి రాంప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చెప్పాడంటే చేస్తాడంతే మాట ఇచ్చారు.. నెరవేర్చారుఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

● వైఎస్ఆర్ పింఛన్ కానుక కార్యక్రమంలో పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే





**కందుకూరు,కలంకౌంటర్ :** గుడ్లూరు మండల పరిషత్ స్కూల్ ఆవరణం లో ఏర్పాటుచేసిన సామాజిక పెన్షన్ 3000 పెంచిన కార్యక్రమంలో వచ్చిన కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట తప్పను – మడమ తిప్పను. ఇది మహానేత రాజన్న మాట.ఆ మాట నుంచి ఆ ఆలోచనలు నుంచి ఆ నమ్మకం నుంచి ఆ పట్టుదల నుంచి పుట్టినవాడే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి అన్నారు. భారతదేశంలోఎక్కువ పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని అన్నారు. భారతదేశం లోఎక్కువ మందికి పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అని చెప్పిన ఎమ్మెల్యే.పింఛన్ రూ.3 వేలు పెంపు సందర్భంగా ప్రజలందరీ ఆశీస్సులతోనే ఇదంతా చేయగలుగుతున్నాను.మన ప్రభుత్వంలో ఇప్పటి వరకూ 28.35 లక్షల కొత్త పింఛన్లు ఇచ్చామని ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ఆదివారమైనా పండుగల సెలవైనా ఒకటో తేదీనే.. వాలంటీర్ ద్వారా మీ ఇంటికే పింఛన్ ఇస్తున్నారుఅని ఎమ్మెల్యే అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రపంచం మొత్తం అల్లాడిపోయిన మన జగనన్న ప్రభుత్వంలో అందరికీ ఒకటో తారీకు వాళ్ల ఇంటి తలుపు తట్టి మరీ పెన్షన్ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది అన్న మహీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ పద్మజ , గుడ్లూరు మండలం ఎంపీడీవో , గుడ్లూరు మండలం ఎమ్మార్వో , గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్, గుడ్లూరు మండల జడ్పిటిసి కొర్శి పాటి బాపిరెడ్డి, గుడ్లూరు మండల కన్వీనర్ కాపులురి కృష్ణ, గుడ్లూరు సర్పంచ్ పాలకిర్తి శంకర్, గుడ్లూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు ఇంకా ప్రభుత్వ అధికారులు వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# మహిళలందరిని లక్షాధికారులు చేయవలసిన అవసరం ఉంది

● డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్ కృష్ణ




**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో వి.ఓ.ఏ ,సి.ఆర్.పి లకు మండల మహిళా సమాఖ్య ఆద్వర్యములో సెర్ప్ ఏర్పాటు చేసిన లఖుపతి దిది (లక్షాధికారి మహిళ ) శిక్షణాకార్యక్రమం లో బాపట్ల జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్ కృష్ణ పాల్గొన్నారు .ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఎర్రకోట ప్రసంగం లో రెండు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా చేస్తామని అందులో భాగంగా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి లక్ష రూపాయల పైన మిగులు ఆదాయం కల్పించాలని, ముందుగా గ్రామసంఘములలో లక్ష రూ తక్కువ సంవత్సర ఆదాయము వున్న రెండు సంవత్సరాలు అనుభవం కలిగి వున్న వారిని ఆర్థికంగా వెనుకబడిన వారిని, గుర్తించాలని వారిని వై.ఎస్.ఆర్ క్రాంతి పదం నుండి దత్తత తీసుకొని ప్రధాన జీవనోపాధి అయిన వ్యవసాయ , వ్యవసాయేతర జీవనోపాదుల లబ్ధిదారుల భాగస్వామ్యము తో గుర్తించి , వారికి తగిన శిక్షణలు ఇచ్చి జీవనోపాదులు మెరుగుపరుచుట తోపాటు అనుబంధ ఆదాయ వనరులను సమకూర్చుకొని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన వై.ఎస్.ఆర్ ఆసరా ,వై.ఎస్.ఆర్ చేయూత ,అమ్మవడి , అధిక రుణసంస్థలైన బాంకు రుణాలు ,స్త్రీ నిధి ,ఉన్నతి లాంటి రుణాలు , పి .ఎమ్ .ఈ జి .పి 2, పి .ఎమ్ .ఎఫ్ .ఎమ్ .ఈ 3, బడుగు వికాసం, ఫిష్ ఆంధ్రా లాంటి సబ్సిడీ పథకాలు వినియోగించుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి .ఎమ్ ఎన్ శ్రీనివాసులు రెడ్డి, మండలాసమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, జిల్లా సోషల్ సెక్యూరిటీ ఏ.పి .ఎమ్ రాజారావు జిల్లా శ్రీనిధి ఏ.జి.ఎం కె.నాగబాబు, శ్రీనిధి మేనేజర్ కామేశ్వరి, సి.సి లు లక్ష్మి సోమేశ్వరి ,శివకోటేశ్వర రావు, పూర్ణచంద్ర రావు ఆకౌంటెంట్ లక్ష్మి, వి.ఓ.ఏ లు పాల్గొన్నారు.

# అధికార వికేంద్రీకరణకు పంచాయితీరాజ్ వ్యవస్థ దోహదపడుతుంది




**విశాఖపట్నం,కలంకౌంటర్ :** అధికార వికేంద్రీకరణకు, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి, స్థానిక సమస్యలు సత్వరం పరిష్కరించబడడానికి పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో అవసరం అని రాజనీతి శాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థ – తీరు తెన్నులు అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ– స్థానిక వనరులు సద్వినియోగం అవ్వడానికి, ప్రజలు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడానికి, ప్రజా నాయకత్వానికి పంచాయతీరాజ్ వ్యవస్థ దోహదపడుతుందని అన్నారు. 73 మరియు 74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీ వ్యవస్థ బలోపేతమైందని, ఈ సవరణలను గురించి అంతా తెలుసుకోవాలని అన్నారు. అనంతరం రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు వై. అనసూయా దేవి – పంచాయతీ వ్యవస్థ నిర్మాణం, అధికారాలు, విధులు, పంచాయతీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రసంగించారు. అనంతరం తృతీయ బి.ఏ. విద్యార్థినులు పంచాయితీ రాజ్ కు సంబంధించిన అనేక అంశాలపై అధ్యయన పత్రాలను సమర్పించారు. సదస్సులో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. సదస్సు నిర్వాహకులను, పాల్గొన్న విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

# ప్రగతి పథంలో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సామాన్య మధ్యతరగతి ప్రజలకు విశేష సేవలందిస్తూ ప్రగతి పథంలో పయనిస్తున్న సహకార బ్యాంకు విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అని బ్యాంకు డైరెక్టర్ జెవి సత్యనారాయణ మూర్తి అన్నారు. స్థానిక సిరి కళ్యాణ వేదికలో శుక్రవారం విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ మచిలీపట్నం శాఖ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సత్యనారాయణమూర్తి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, హెచ్ సురేంద్రనాథ్ బెనర్జీ, జి అంజిబాబు, ఏ కోటేశ్వరరావు, ఎం వెంకట బాబా ప్రసాద్, ఏ శ్యామ్ మనోహర్, చింతా రాజేశ్వరి దేవి తదితరులు ప్రసంగించారు.

# మానుగుంట కు ధన్యవాదాలు తెలిపిన చనమాల



**కందుకూరు,కలంకౌంటర్ :** స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి బృందావనం వైయస్సార్ సిపి నాయకుడు చనమాల కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు . కందుకూరు పట్టణ వైయస్సార్ సిపి పార్టీ కమిటీలో జనరల్ సెక్రటరీగా నియమించినందులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహిధరరెడ్డి కోటేశ్వరరావు నీ అభినందించి పార్టీ పదవుల వలన మీపై బాధ్యతలు మరింతగా పెరుగుతాయి అని అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్ళాలి అని సూచించారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే నీ కలిసిన వారిలో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, స్కందపురి జనార్దన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం , సీనియర్ నాయకులు కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి పాశం కొండయ్య, యువజన విభాగం జిల్లా కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా వున్నారు.

# విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంలో శుక్రవారం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతులు మీదుగా విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతోటి వారికి ట్యాబులను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిజ్ఞానాన్ని పెంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ని కాపాడుకోవడం మన అందరి బాధ్యతు డి ఎం పెద్దన్న శెట్టి

● పల్లె వెలుగు ప్రయాణికులకు గిఫ్ట్ లు అందజేసిన డి ఎం




**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పల్లె వెలుగు గిఫ్ట్ స్కీమును డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి డ్రా తీసి ప్రయాణికులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ పెద్దన్న శెట్టి మాట్లాడుతూ మొగిలిచర్ల, ఇసుక పాలెం, కొండాపురం, కలిగిరి రూట్ లో పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన ప్రయాణికులకు పల్లె వెలుగు స్కీమును ప్రవేశపెట్టామనితెలిపారు. ఆర్టీసీ డిపో లాభాలలో ఉండాలని ఉద్దేశంతో ప్రయాణికులకు ప్రోత్సాహకాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రయాణికులు ఇతర వాహనాల్లో ప్రయాణాలు చేయకుండా వీలున్నంతవరకు ఆర్టీసీ బస్సులోనే సురక్షితంగా ప్రయాణాలు చేసి ఆర్టీసీని కాపాడుకోవాలని ఆయన ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్ రావు, ఆర్టీసీ ఎస్ఐ సుందరం, సిబ్బంది పాల్గొన్నారు.

# కనిగిరి సభకు భారీగా తరలి వెళ్లిన కందుకూరు తెలుగుదేశం శ్రేణులు



**కందుకూరు, కలంకౌంటర్ :** రా...కదలిరా పేరుతో తెలుగుదేశం పార్టీ శుక్రవారం కనిగిరిలో నిర్వహించిన బహిరంగ సభకు కందుకూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు తరలి వెళ్లారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంతో పాటు మిగిలిన ఐదు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. 250 కి పైగా కార్లు, 25 బస్సులు, 300కు పైగా మోటారు సైకిళ్ళు, ఇంకా 50కి పైగా ఆటోలలో పార్టీ శ్రేణులు బహిరంగ సభలో పాల్గొనేందుకు బయలుదేరారు. పార్టీ కార్యాలయం వద్దనుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు కందుకూరు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

# పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహీధర్రెడ్డి



**గుడ్లూరు, కలంకౌంటర్ :** గుడ్లూరు మండలంలోని ప్రజలకు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతులు మీదగా పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు తాము అనుభవించే భూమికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాశ్వత పట్టాలను అందజేయడం ఓ గొప్ప సంకల్పం అని అన్నారు. ఇది చరిత్రలో మిగిలిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు రెవెన్యూ అధికారులు, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారసత్వంగా వచ్చిన భూమిలో జగన్ బొమ్మతో రాళ్లు ఎందుకో అర్థం కావడం లేదు: పవన్ కల్యాణ్



**విజయవాడ,కలంకౌంటర్ :** నేను ఇచ్చేవాడ్ని, మీరు తీసుకునేవాళ్ళు... అందరూ నాకు లోబడి ఉండాలి అనే మైండ్ సెట్ జగన్ ది అంటూ జనసేనాని పవన్ కల్యాణ్ విమర్శనాస్త్రాలు సంధించారు. పవన్ కల్యాణ్ ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశం అయ్యారు. ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై న్యాయవాదులు పవన్ కు వివరించారు. దీనిపై పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారసత్వంగా వచ్చే భూమిలో జగన్ బొమ్మతో రాళ్లు ఏమిటో అర్థం కావడంలేదని అన్నారు. "పట్టా పుస్తకాల్లో జగన్ ఫొటో అవసరమా? రాజ్యాంగం ప్రకారం నడుచుకునేవారిలో ఇలాంటి ఆలోచనలు ఉండవు, ఇటువంటి పనులు చేయరు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆస్తులు దోచుకోవడాన్ని సులభతరం చేసేందుకే ఈ చట్టం తీసుకువచ్చినట్టుందని విమర్శించారు.

# శ్రీ అంకమ్మ తల్లి కి వైభవంగా అభిషేకం పల్లకి సేవ



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత, ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రతి శుక్రవారం నిర్వహించే పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు.శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో, పసుపు, కుంకుమ, గంధం, విభూదిలతో కన్నుల పండుగ గా అమ్మవారి అభిషేకం జరిగింది. అభిషేకానంతరం అమ్మవారిని నైనానందకరంగా అలంకరించారు. అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. గుడ్లూరు సీఐ సుబ్బారావు అమ్మవారి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మహిళా భక్తులు లలిత సహస్రనామ పారాయణ అన్ని ఆలపించారు. కన్నుల పండుగగా శ్రీ అంకమ్మ తల్లి పల్లకి సేవ శుక్రవారం రాత్రి నిర్వహించారు. తొలుత శ్రీ అంకమ్మ తల్లికి పూజ నిర్వహించి పల్లకి సేవ ప్రారంభించారు. మంగళ వాయిద్యాలతో, కోలాటం నృత్యాలతో పల్లకి సేవ వైభవంగా జరిగింది. శ్రీ నటరాజనాట్యమండలి సరస్వతీ నిలయం వారు చిన్నారులతో పల్లకి సేవ ముందు నిర్వహించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. జై అంకమ్మ తల్లి నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మ్రోగింది. శ్రీ అంకమ్మ తల్లి పల్లకి సేవలో నూతన వధూవరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవకి చేతుల మీదగా విద్యార్థులకు శ్రీరాముని అక్షతలు అందజేత





**పుట్టపర్తి,కలంకౌంటర్ :** అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతి ష్ట ఈనెల 22వ తారీకు జరగనుంది. దేశవ్యాప్తంగా శ్రీరా ముని అక్షతలు అందజేస్తున్నారు. అందులో భాగంగా పుట్ట పర్తి వాసవి నివాస్ నందు విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షితలు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు చేతులు మీదుగా పుట్టపర్తి వాసవి ఇంగ్లీష్ మీడియం విద్యా ర్థులకు,ఉపాధ్యాయులకు,సిబ్బందికి శ్రీరాముని అక్షతలు కంకణాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవకి మాట్లా డుతూ విశ్వహిందూ పరిషత్ వారు చెప్పిన విధంగా మన హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుని ఆలయం అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మించడం మన అదృష్టం అని అన్నారు.హిందువులకు ఎంతో ముఖ్యమైన కాశీలో విశ్వేశ్వరాలయం, అయోధ్యలో శ్రీరాముని ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకంగాని మోడీ ఆధ్వర్యంలో నిర్మించుకో వడం భారతదేశ ప్రజల అదృష్టమని అన్నారు.. ప్రతిష్ట రోజు ఇళ్లల్లో దీపాలు వెలిగించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత సంపర్క ప్రముఖ్ రాఘ వేంద్ర, విభాగ్ సంపర్క ప్రముఖ్ సుబ్బరాజు గుప్తా, విభాగ్ ప్రచారక లక్ష్మణ్, సత్యసాయి జిల్లా విహెచ్ పి అధ్యక్షులు వేణుగోపాల్, సమాజక సమరత వివేకానంద, ఎస్ ఎస్ ఎఫ్ డివిజన్ ప్రచారక్ సుధాకర్, కండ కార్యవాహ సాయి,వాసవి సత్ర సముదాయాల గౌరవ అధ్యక్షులు శిద్దా నాగేశ్వరరావు, కోట సూర్యనారాయణ, దర్శి వాసు, విద్యాధరరావు, మాజేటి వేణుగోపాల కృష్ణ శ్రేష్ఠి, పారేపల్లి దీనదయాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





మామిడి వేంకటార్యులు 11వ వారసుడుఆర్యవైశ్య సమాజంకు వచ్చిన సందర్భంగా చిరు సత్కారం..

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# జనవరి 31న భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు

● రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్





**భీమవరం,కలంకౌంటర్ :** శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవల సిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ తెలిపారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుధ్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిథి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, జాయింట్ సెక్రెటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, విశ్వనాథ్, పశ్చిమగోదావరి డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల పాల్గొన్నారు.

# అప్పన్న దీక్షలను విస్తృత ప్రచారం చేయండి -ఈవో



**సింహాచలం,కలంకౌంటర్ :** ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్నారు విరమణ సందర్భంగా చందన స్వాములు గురుస్వామి సానబోయిన రాజు ఆధ్వర్యంలో శుక్రవారం దేవస్థానం స్థానం కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఈవో భక్తులకు కావలసిన సౌకర్యాలను దేవస్థానం అందిస్తుందని రేపు దీక్ష విరమణ సందర్భంగా భక్తులు సకాలంలో సింహగిరి చేరుకొని క్రమశిక్షణతో స్వామివారిని దర్శించు కోవాలని సూచించారు. శనివారం భక్తులు రద్దీ ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఉదయం 7:30 లోపు వచ్చే భక్తులకు అంతరాలయ దర్శనం ఉంటుందని ఈ విషయాన్ని భక్తులు గమనించి నిర్ణీత సమయానికి సింహగిరి చేరుకుని స్వామిని దర్శించుకోవాలని దీక్షలో ఉన్న సందర్భంగా భక్తులకు ఉచిత బస్ సౌకర్యం తోపాటు ప్రసాద వితరణ స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేస్తామని ఈవో తెలిపారు. స్వామివారి దీక్షలకు గురుస్వామి ప్రచారం చేపట్టాలని కోరారు

# సుపరిపాలన ఏదీ?

● రాష్ట్రాన్ని కాపాడుకుందాం ● రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి పంపితేనే తెలుగుజాతికి పూర్వ వైభవం ● 2029 నాటికి ఏపీ నంబర్ వన్ కావాలని ప్రణాళికలు రచించాం ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**కనిగిరి,కలంకౌంటర్ :** రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి పంపితేనే తెలుగుజాతికి పూర్వ వైభవం వస్తుందని టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. జనసేనతో కలిసి సార్వత్రిక ఎన్నికల ప్రచా రానికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టింది. 'రా.. కదలి రా..' పేరు తో శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో నిర్వహించిన సభకు చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి మళ్లీ మంచి రోజులు రావాలని సంకల్పం చేయాలని కొత్త ఏడాది సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలి రా! అని పిలుపునిస్తే ఒక ప్రభంజనమైంది. ఈరోజు మీ అందరి సహకారం అడుగుతున్నా. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి రా.. కదలిరా! అని పిలుపునిస్తున్నా. నేను.. పవన్ కల్యాణ్ మాత్రమే కాదు..రాష్ట్రాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత. 'రా కదలి రా' కార్యక్రమాన్ని పౌరుషాల గడ్డ ప్రకాశం నుంచి ప్రారంభించాం. కనిగిరిలో అఖండ స్వాగతం పలికిన అందరికీ అభినందనలు. కనిగిరి సభ ద్వారా పిలుపునిస్తున్నా. 'సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి'. అభివృద్ధి - సంక్షేమమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. ఈ దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్. గత ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడింది. మీకు ఇచ్చేది పది రూపాయలు అయితే దోచుకునేది వంద రూపాయలు. సుపరిపాలన అంటే ప్రజల ఖర్చులు తగ్గించి, వారి ఆదాయం, జీవన ప్రమాణాలు పెంచడం. కానీ, రాష్ట్రంలో ఎక్కడా సుపరిపాలన లేదని విమర్శించారు.

**ఎమ్మెల్యేలు..ఎంపీలకు బదిలీలు ఉంటాయా? :** "రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలే. ఒక్క ఛాన్స్ అన్నారని జగన్ మాయలో పడ్డారు. పాదయాత్రలో అందరికీ ముద్దులు.. ఇప్పుడేమో పిడిగుద్దులు. కుటుంబ పెద్ద బాగుంటేనే ఇల్లు బాగుంటుంది. మేం ఐటీ ఆయుధం ఇస్తే.. జగన్ రూ.5వేల ఉద్యోగం ఇచ్చారు. పాలన సమర్థంగా ఉంటే కరెంట్ ఛార్జీలు పెంచే అవసరం లేదు. ఎక్కడ చూసినా పన్నుల భారం పెరిగింది. తెదేపా పాలనలో ఇసుక ఉచితంగా ఇచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ ప్రజలే కట్టాలి. రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెడుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు బదిలీలు ఉంటాయని ఊహించలేదు. యర్రగొండపాలెంలోని చెత్త.. కొండపిలో బంగారం అవుతుందా? మన రాష్ట్రంలో అద్భుతమైన వనరులు ఉన్నాయి. 2029 నాటికి ఏపీ నంబర్ వన్ కావాలని ప్రణాళికలు రచించాం. నా అనుభవంతో రాష్ట్రాన్ని బాగుచేస్తానని చంద్రబాబు తెలిపారు.

# అధైర్యపడొద్దు..మీకు మేమున్నాం

● బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా ● ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం

● ముగిసిన ఉత్తరాంధ్ర నిజం గెలవాలి పర్యటన



**విశాఖపట్నం, కలంకౌంటర్ :** కుటుంబ పెద్దలను కోల్పోయి శోకస ంద్రంలో మునిగిన కుటుంబాలకు అధైర్యపడొద్దు...మీకు మేమున్నా మంటూ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి ఉత్తరాంధ్ర పర్యటన 3వ రోజు విశాఖపట్నం, గాజువాకలో నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక ఆకస్మికమరణానికి గురైన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. నోవాటెల్ విడిది కేంద్రం నుండి ప్రారంభమైన భువనేశ్వరి మొదటగా విశాఖ సౌత్ నియోజకవర్గంలోని 47వ వార్డులో టీడీపీ కార్యకర్త జాగరపు చిన్న(47) కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న 03-10-2023న గుండెపోటుతో మరణించారు. చిన్న భార్య గౌరి, కుమార్తెలు దేవి, నందిని, కుమారుడు కిరణ్ లను భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. కుటుంబపెద్ద లేరని అధైర్య పడొద్దు..మీకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం 41వ వార్డులోని మలిశెట్టి రమణ(55) కుటుంబాన్ని పరామర్శించారు. రమణ 2023 అక్టోబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. వారి కుమారుడు రాజు, కోడలు సంతోషి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్నివేళలా అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం విశాఖ నార్త్ నియోజకవర్గంలోని 45వ వార్డులో పంచిరెడ్డి కనకారావు(52) కుటుంబాన్ని పరామర్శించారు. కనకారావు 2023 సెప్టెంబర్ 13న గుండెపోటుతో మరణించారు. వారి భార్య పార్వతి, కుమార్తె ఉదయశ్రీ, కుమారుడు శ్యామ్ లను భువనేశ్వరి పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులని, వారికి పార్టీ అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. భోజన విరామం అనంతరం గాజువాక నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మొదటగా గాజువాక 65వ వార్డులోని కోరుకొండ వెంకటరమణ(61) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకటరమణ భార్య మంగ, కుమారుడు శ్రీను, కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం గాజువాక 65వ వార్డులోని ఉప్పలపాటి సరోజిని కుటుంబాన్ని పరామర్శించారు. సరోజిని భర్త వెంకట అప్పల నరసింహరాజు, కుమారుడు శ్రీనివాసరాజు, కోడలు సునీత, కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం 69వ వార్డులోని పమిడిముక్కల రాధాకృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించారు. రాధాకృష్ణమూర్తి కుమారులు వెంకట్రావు, ప్రభాకర్, కోడళ్లు స్వరాజ్యలక్ష్మి, శశికళ లతో మాట్లాడి వారిని ఓదార్చారు. పార్టీ అన్నివిధాలా అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిసాయం అందించారు. బాధిత కుటుంబాల పరామర్శ అనంతరం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరకుని హైదరాబాద్ వెళ్లారు






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com